


8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 19 నవంబర్ 2023 | www.navatelangana.com

**తల్లి కోసం తనయుల ప్రచారం**



సెంటర్‌స్ప్రెడ్‌లో

**ఓటర్ స్లిప్‌లు అందించాలి**



3లో..

**23న సీఎం ప్రజా ఆశీర్వాదసభ**



8లో..

**అక్రమ కట్టడాల కూల్చివేత**



7లో..

# పేరు పెద్ద.. అభివృద్ధికి 'చింత'



సంగారెడ్డి నియోజకవర్గం

- హామీలతోనే కాలమెల్లదీస్తున్న జగ్గారెడ్డి, చింత ప్రభాకర్
- పదేళ్లైనా పట్టని అభివృద్ధి • ఎన్నికల వేళ హామీలు
- ఐటీ హబ్, మెట్రో విస్తరణకు మోక్షమెప్పుడు
- అవుటర్ రింగ్‌రోడ్డు.. డంపింగ్ యార్డుల ముచ్చట
- మురికి కూపంగా మహబూబ్‌సాగర్ చెర్వు
- రాజీవ్ పార్క్ ఆధునీకరణకు అడ్డొచ్చిందెవరు
- కోల్డ్ స్టోరేజీలు.. హార్టికల్చర్ పాలిటెక్నిక్
- 10 వేల ఇళ్ల స్థలాలు పదేళ్ల పాలనలో ఎందుకియ్యలే

నవతెలంగాణ-మెదక్
ప్రాంతీయ ప్రతినిధి

పేరు పెద్ద అభివృద్ధి దిబ్బ అన్నట్లుగా ఉంది సంగారెడ్డి నియోజకవర్గం పరిస్థితి. పదేళ్లుగా పట్టని అభివృద్ధి గురించి హామీల మీద హామీలిస్తున్నారు. ఐదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ఏనాడూ అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రభుత్వం తరపున అన్నీ తానై నడిపిన చింత ప్రభాకర్ సైతం పెద్దగా చేసిందేమీ లేదనే అభిప్రాయముంది. ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలు తప్ప నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి పాటుడలేదు. ఇద్దరు కూడా ప్రొటోకాల్ పదవుల్లో ఉన్నా సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై శ్రద్ధ చూపలేదనే చెప్పాలి. ఎన్నికలు రాగానే సంగారెడ్డిలో అన్ని చేస్తామంటూ హామీలిస్తున్నారు.సంగారెడ్డి పారిశ్రామిక జిల్లాగా

మిగతా 2లో..

## నేడు సీపీఐ(ఎం) బహిరంగ సభ

- హాజరుకానున్న బీవీ రాఘవులు
- పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి జి.జయరాజు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో సీపీఐఎం దూసుకుపోతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇప్పటికే ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నాయి. ఇప్పటికే ఇస్నాపూర్ చౌరస్తాలో కార్మిక బహిరంగ సభ నిర్వహించారు. ఆ సభకు సీపీఐఎం జాతీయ నాయకులు సాయిబాబు హాజరై మాట్లాడారు. కార్మికోద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న మల్లికార్జున్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. పటాన్‌చెరు, అమీన్‌పూర్, గుమ్మడిదల, జిన్నారం, రామచంద్రాపురం మండలాల్లోని పట్టణాలు, గ్రామాల్లో సీపీఐఎం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఓటర్లను కలుస్తూ సుత్తికొడవలి చుక్క గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎక్కడ చూసినా సీపీఐఎం ఎర్రజెండా కార్యకర్తలు ప్రచారం చేస్తూ కనిపిస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరు నియోజకవర్గంలో లక్షన్నర వరకు కార్మికుల ఓట్లున్నాయి. సీపీఐఎం కార్మికుల పక్షాన నికరంగా పోరాడినందున ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నారు. కార్మిక వర్గం నుంచి అపూర్వ ఆధరణ లభిస్తుంది. అందులో భాగంగా ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

**భారీగా తరలిరావాలి: జి.జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి**

పటాన్‌చెరు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం బీరంగూడ మార్కెట్ ఆవరణలో నిర్వహించే భారీ బహిరంగ సభకు సీపీఐఎం కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధికంగా తరలిరావాలని కోరారు. ఈ బహిరంగ సభకు

మిగతా 2లో..

## అస్థికలు కలిపేందుకు వచ్చి..

- నీట మునిగి అన్నదమ్ముల మృతి • రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

పెద్దనాన్న అస్థికలు కలిపేందుకు వచ్చిన ఇద్దరు అన్నదమ్ములు పోచారం ప్రాజెక్టులో నీట మునిగి ఒకరి తర్వాత ఒకరు కుటుంబ సభ్యులు చూస్తుండగానే మృతి చెందిన సంఘటన శనివారం మెదక్-కామారెడ్డి జిల్లా సరిహద్దులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇనాం తండాకు చెందిన చౌహన్ హరిసింగ్(45), బాల్ సింగ్ (41) అన్నదమ్మిలిద్దరు పెద్ద నాన్న లచ్యా అస్థికలను శనివారం ఉదయం ప్రాజెక్టులో కలిపేందుకు వచ్చారు. ఈ క్రమంలో హరిసింగ్ ప్రాజెక్టులో దిగే క్రమంలో నీట మునిగాడు. ఇది గమనించిన బాల్ సింగ్ అన్నను కాపాడే క్రమంలో ఇద్దరు నీట మునిగారు. సమాచారం అందుకున్న హవేలీఘనపూర్ పోలీసులు గజ ఈతగాళ్లు శ్రీనివాస్, సత్యం సహాయంతో మృతదేహాలను బయటకు తీశారు. పంచనామా

మిగతా 2లో..

## ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతర పోరాటం

- సీపీఎం అసెంబ్లీ అభ్యర్థి జె.మల్లికార్జున్




నవతెలంగాణ - పటాన్ చెరు

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది సీపీఎం మాత్రమేనని, అసెంబ్లీలో ప్రజా గొంతుక వినిపించాలంటే సీపీఎంను గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి జె.మల్లికార్జున్ ఓటర్లను కోరారు. శనివారం మండలం ముత్తంగి, చిట్కుల్, ఇస్నాపూర్‌లోని దత్తాత్రేయ కాలనీ, పాశమైలారంరోడ్, ప్రముఖ్ నగర్, ఓడిఎఫ్ కాలనీ, ఎన్ఎంఆర్ కాలనీ, సాయి ప్రియ కాలనీ, రైస్ మిల్లు రోడ్డు, మంజీర కాలనీలలో సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాశం మైలారం పారిశ్రామిక ప్రాంతంలో లక్షలాది మంది కార్మికులు, పేదలు అనేక సమస్యలతో బాధపడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సీపీఎం పోరాడుతుందని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కార్మికులకు బీమా వంటి భద్రత సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 ఇవ్వాలని,

మిగతా 2లో..

## నేడు సీపీఐ(ఎం) బహిరంగ సభ

(మొదటి పేజీ తరువాయి)

సీపీఐఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘువులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. అదే విధంగా సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లిఖార్జున్ పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

## అస్థికలు కలిపేందుకు వచ్చి..

(మొదటి పేజీ తరువాయి)

చేసి శవ పరీక్ష నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు. కొండాపూర్ ఇనాం తండాలో ఇద్దరు అన్నదమ్ములు మరణించడంతో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.

## ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతర పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాల అమలు కోసం పెద్ద ఎత్తున సీపీఎం ఉద్యమాలు చేసిందన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటాలకు సీపీఎం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్మిక నాయకుడిగా తాను నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాడుతున్నట్లు చెప్పారు. కార్మికుడిగా కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యలు తెలుసని అన్నారు. అసెంబ్లీలో కార్మికుల పక్షాన గొంతు వినిపించాలంటే సీపీఎం సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే రాజయ్య, పాండురంగా రెడ్డి, సీపీఎం నాయకులు బి.నాగేశ్వరరావు, శ్రీనివాస్, గంగాధర్, సతీష్, సుధాకర్, లగాన్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

## సిద్దిపేట బిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి

**నవ తెలంగాణ - సిద్దిపేట**

సిద్దిపేట బిడ్డగా తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, మీకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. నాయకులు షాబొద్దిన్, సితాబాలు, బిక్షపతి, కలిముద్దీన్, వహాబ్, అస్మత్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**నవతెలంగాణ-మర్కుక్**

కాంగ్రెస్ తోనే రాష్ట్ర సమగ్రాబివృద్ధి జరుగుతుందని గజ్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి అన్నారు.శనివారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ మోహిజ్ ,కొలుకూరి హన్మంత రెడ్డి,సొక్కుల శ్రీకాంత్ రెడ్డిలు మర్కుక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్,సీనియర్ నాయకులు నాగిరెడ్డి, థశరత అద్వర్యంలో తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సలాక్‌పూర్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-మద్దూరు**

మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి ఇర్రి రాజేశ్వర్ రెడ్డి,మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కామిడీ రమణా రెడ్డి,మాజీ సర్పంచ్ బందారం శ్రీనివాస్, నిమ్మ రవీందర్ రెడ్డి,భాస్కర్,ఫసి బాయ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు

**నవతెలంగాణ-మద్దూరు**

దూల్మిట్ట మండలం కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ నరహరి గౌడు,మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు కోల సత్తయ్య గౌడ్,శ్యామల మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుంటుపల్లి సుధాకర్,ఎండి రఫీ,సుద్దాల జగ్గయ్యలు శనివారం మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ రాబోతోంది

**నవతెలంగాణ-వర్గల్**

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ రాబోతుందని ఆలిండియా పంచాయతీ రాజ్ సంఘటన్ కాంగ్రెస్ చైర్మన్ మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. శనివారం శాఖరంలో పలువురు మైనార్టీ నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంటా నర్సారెడ్డితో కలిసి ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్‌రెడ్డి, నేతలు తోట ముత్యాలు, గోపాల్ రెడ్డి, కుత్బుద్దీన్ పాషా, జాఫర్, నర్సాగౌడ్, జయరాంలు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, బాదె వెంకట్, గోరేమియా పాల్గొన్నారు.

## పేరు పెద్ద.. అభివృద్ధి దిబ్బ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చెందింది. సాంకేతిక విద్యనభ్యశించిన యువత ఉపాధి కోసం బెంగుళూరు, ఇతర నగరాలకు వెళ్తున్నారు. స్థానికంగానే ఉపాధి అవకాశాల్లేవనే అసంతృప్తితో ఉన్నారు. సంగారెడ్డిలో ఐటీహబ్ ఏర్పాటు చేస్తే పది వేల మందికి స్థానికంగా ఉపాధి లభించే అవకాశాలొస్తాయి. ఐటీ హబ్ కావాలని యువత ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తుంది. సిద్దిపేటతో పాటు అనేక జిల్లా కేంద్రాల్లో ఐటీ హబ్‌లు పెట్టిన ప్రభుత్వం సంగారెడ్డిలో ఎందుకు ఏర్పాటు చేయదు. అందు కోసం స్థానిక ఎమ్మెల్యే లేదంటే అధికార పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ తగిన ప్రయత్నం చేయలేదు. అదే విధంగా ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, విద్య, వైద్య అవసరాల కోసం సంగారెడ్డితో పాటు జిల్లా ప్రజలు నిత్యం హైదరాబాద్‌కు వెళ్తున్నారు. సరైన రవాణా సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంగారెడ్డి నుంచి మియాపూర్ వరకు ట్రాఫిక్ సమస్యతో ప్రయాణాలు కష్టంగా మారాయి. అందుకే మియాపూర్-సంగారెడ్డి వరకు మెట్రోలైన్‌ను విస్తరించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. మెట్రో విస్తరణ కోసం సీపీఐఎం పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసింది. మంత్రి, అధికారుల్ని కలిసి చర్చించింది. అధికారంలో ఉన్న చింత ప్రభాకర్, ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి గట్టిగా పట్టుపడితే మెట్రో విస్తరణ ఎప్పుడో జరిగేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమీపించగానే కేటీఆర్ ఇస్నాపూర్ వరకు మెట్రో విస్తరిస్తామని ప్రకటించారు. అది కూడా సంగారెడ్డి వరకు అనలేదు.

**కోల్డ్ స్టోరేజీలు.. హార్టికల్చర్ పాలిటెక్నిక్**

సంగారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న, మిరప, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ చెరుకు వంటి పంటలు పండుతున్నాయి. వీటిని గిట్టుబాటు ధరలకు అమ్ముకునేందుకు వీలుగా నిల్వ చేసుకునే సదుపాయం కల్పించాలి. అందుకే రైతులు కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలని కోరారు. పదేళ్లుగా ప్రభుత్వం శ్రద్ధచూపకపోగా కీలకమైన నాయకులైన బీఆర్ఎస్ అభ్యర్థి కూడా పట్టించుకున్నదిలేదు. మామిడి, బత్తాయి, నిమ్మ, బొప్పాయి, సపోట, డ్రాగన్, జామ వంటి పండ్ల తోటల సాగవుతున్నాయి. ఉద్యానవన రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నా అందుకు సంబంధించిన కోర్సు చదివేందుకు హార్టికల్చర్ పాలిటెక్నిక్ అవసరముంది. వీటిని ఎన్నికలప్పుడే మ్యానిపెస్టోలో పెట్టడం కాకుండా పదేళ్ల కాలంలో ఎందుకు తేలేదనే ప్రశ్న తలెత్తుతుంది.

**పదేళ్లుగా పది వేల ఇళ్ల స్థలాలెందుకివ్వలే?**

పదేళ్ల ప్రభుత్వ కాలంలో ఇళ్ల స్థలాల పంపిణీ జరగలేదు. సంగారెడ్డి, సదాశివపేట, కంది, కొండాపూర్‌లో నివుల నీడలేని పేదలు పదేళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురూ చూస్తున్నారు. సీపీఐఎం ఆధ్వర్యంలో పలు చోట్ల ప్రభుత్వ స్థలాల్ని గుర్తించి పేదల చేత గుడిసెలేయించారు. పట్టాలివ్వాలని అధికారులకు దరఖాస్తులు పెట్టించారు. అనేక సార్లు మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుల్ని కలిసి విన్నవించారు. ధర్నాలు, దీక్షలు, ఆందోళనలు చేశారు. సదాశివపేటలో పదేళ్ల క్రితం ఐదు వేల మందికి పట్టాలిచ్చినా పొజీషన్ చూపలేదు. పైగా పేదలు గుడిసెలు వేసుకుంటే దాడులు చేశారు. సంగారెడ్డిలో రాజీవ్ గృహకల్ప, ప్రభుత్వ స్థలంలో ఆరెనెళ్లుగా గుడిలు వేసుకున్నా అధికారులు పట్టాలివ్వలేదు. గతంలో ఎన్నికల్లో గెలిపిస్తే కంది ఐఐటీ దగ్గర 4 వేల మందికి ఇళ్ల స్థలాలిస్తానని ఎమ్మెల్యే జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఐదేళ్లైనా ఒక్కరికీ ఇవ్వలేదు. ఆయన ఇస్తానన్న అదనపు రూ.500 పింఛన్, గల్లీకో ఏటీఎంల హామీలు కూడా గాల్లో కలిశాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నాయకులు సైతం పేదలకు ఇళ్ల స్థలాలిప్పించలేదు. మంత్రి హరీశ్‌రావు మాత్రం సంగారెడ్డిలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే పదివేల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఎన్నికల వేళనే పేదల ఇంటి సమస్య గుర్తుకొస్తదా అని పలువురు మహిళలు అంటున్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్లను కూడా కార్యకర్తలకు తప్ప అర్హులైన పేదలకివ్వలేదనే చర్చ ఉంది.

**ఇన్నాళ్లు ఎందుకు పట్టించుకోలేదు**

సిద్దిపేట, గజ్వేల్ మాదిరిగా సంగారెడ్డి ఎందుకు అభివృద్ధి కాలేదు. ఔటర్ రింగ్ రోడ్డు లేక రవాణా సమస్యలు తప్పట్లేదు. సంగారెడ్డి, సదాశివపేటలో డంపింగ్ యార్డుల్లేక రోడ్లపైనే చెత్తపోస్తున్నారు. రాష్ట్రంలో పాత జిల్లా కేంద్రాలన్నీటిలోనూ డంపింగ్ యార్డులున్నాయి. మహబూబ్‌సాగర్ చెరువు మురుగుమయమైంది. జిల్లా కేంద్రంలో ఉన్న చెర్వును సందరీకరణ చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఆటంకాలేమున్నాయి. ఇన్నాళ్లు పట్టలేదు కానీ..! జలవిహార్ చేస్తామని చెబుతున్నారు. సంగారెడ్డి, సదాశివపేటలో ఆడిటోరియాలు, క్రీడామైనాదానల్లేవు. అంబేద్కర్ స్టేడియం మందుబాబులకు నిలయంగా మారింది. రాజీవ్‌పార్కు పడావు పడినా పట్టించుకోలేదు. పిల్లలు, వృద్ధులు, కుటుంబ సభ్యులు కాస్త ఆటవిడుపు కోసం వెళ్లేందుకు కనీసం పార్కుల్లేవు. షాదీఖానాలు, ఆలయాల అభివృద్ధి చేస్తే ఎవరొద్దాన్నారు. మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల అవసరమున్నా ఎందుకు ఏర్పాటు చేయలేదు.

## మద్యపాన రహిత తెలంగాణ నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

**నవతెలంగాణ మిరుదొడ్డి**

మద్యపాన రహిత తెలంగాణ నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి తీన్మార్ మల్లన్న రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని ఆ రెండూ పార్టీల్లో ఏ పార్టీకి ఓటేసినా ఒకటేనాన్నారు. రెండు సార్లు ఎంపీ గా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక అభివృద్ధి మరిచిన సిద్దిపేట కు పబ్బులు ఏర్పాటు చేయాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో చేపట్టిన కాలేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలు అవినీతి అక్రమాలు జరిగాయని అందుకు ఈ పాలకులే కారణమని మల్లన్న ఆరోపించారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేసీఆర్ విఫలమయ్యారని మండిపడ్డారు. స్వరాష్ట్రం ఏర్పడిన క్రమంలో 16 వేల మిగులు బడ్జెట్ ను ఉంటే సీఎం కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీల మేనిఫెస్టో అమలుతో నిరుపేదల సంక్షేమానికి అండగా ఉంటుందన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను బంగారు తెలంగాణ గా మార్చడానికి చేయి గుర్తుకు ఓటు వేయాలన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందనీ పేర్కొన్నారు.ముత్యం రెడ్డి ఆశయ సాధనకు చెరుకు శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం చెరుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. భాజపా, భారాసాల మాటలు నమ్మి ఓటరు మోసపోవద్దని అభ్యర్థించారు. మండల అధ్యక్షుడు రాజేశం, సీనియర్ నాయకులు భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

**నవతెలంగాణ-మర్కుక్**

కాంగ్రెస్ తోనే రాష్ట్ర సమగ్రాబివృద్ధి జరుగుతుందని గజ్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి అన్నారు.శనివారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ మోహిజ్ ,కొలుకూరి హన్మంత రెడ్డి,సొక్కుల శ్రీకాంత్ రెడ్డిలు మర్కుక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్,సీనియర్ నాయకులు నాగిరెడ్డి, థశరత అద్వర్యంలో తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మంత్రి హరీశ్‌రావును ఓడించాలి

**నవతెలంగాణ-నంగునూరు**

పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరక పోయిందని ఈ ఎన్నికల్లో మంత్రి హరీశ్‌రావును ఓడించాలని బీజేపీ సిద్దిపేట అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దర్గపల్లి, బద్దిపడగ, సిద్ధన్నపేట, రాంపూర్ గ్రామాల్లో బీజేపీ నాయకులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు మాయ మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరు బాగుపడలేదన్నారు. సిద్దిపేట ప్రజల చైతన్యం ముందు హరీశ్‌రావు మాటల పిట్టకథలు నడవవన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు బెదురు కుమారస్వామి, నాయకులు పేరాల తిరుపతిరావు, వాసర యాదమల్లు, వేముల రత్నాకర్ రెడ్డి, బండి సతీష్, గట్టు రవి, బొల్లు తిరుపతి, చిక్కుడు శ్రీనివాస్, కలకుంట్ల స్వామి, వెంకట్రాంరెడ్డి, కృష్ణమాచారి, వస్పరి స్వామి పాల్గొన్నారు.

## రైతు సంఘం నాయకులు పాకాల శ్రీవారి రావు

**నవతెలంగాణ-తొగుట**

కలబొల్లి హామీలు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీవ్రంగా అన్యాయం చేసిందని రైతు సంఘం నాయకులు పాకాల శ్రీవారి రావు అన్నా రు.శనివారం తొగుట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఎమ్మె ల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి విలేకరు లతో మాట్లాడారు.రుణమాఫీ ఎండిపోయిన పంట కు నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చిన నాయ కులు అమలు చేయకుండా ఎన్నికల ప్రచారం నిర్వ హించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఈ బీఆర్ఎస్ నాయకులను జైలుకు పంపించడం ఖాయం హెచ్చరించారు. ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్య దర్శి రేపాక తిరుపతి,నాయకులు భూపాల్ రెడ్డి, శ్రీనాకర్ రెడ్డి, నాయకులు విజయ్ రెడ్డి,కొంగరి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల అందజేత

**నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల ( బ్యాలెట్ యూనిట్స్) మొదటి విడత సప్లమెంటరీ రాండమైజేషన్ చేయుటకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో, శనివారం జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జే పాటిల్ గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మరియు సిద్దిపేట శాసనసభ నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ బాక్స్ లు అవసరమని భావించి నియోజకవర్గాలకు అవసరమైన హుస్నాబాద్ నియోజకవర్గానికి 380, సిద్దిపేట నియోజకవర్గానికి 341 అదనపు బ్యాలెట్ యూనిట్లను కేటాయించి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగింది. అనంతరం కొండపాక మండల కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్ల లో బ్యాలెట్ యూనిట్లను ఈఎంఎస్ ద్వారా స్కానింగ్ చేసి ఆయా రిటర్నింగ్ అధికారులకు ఈవిఎంలను అందజేశారు.

3

నవతెలంగాణ

మెదక్

ఆదివారం | 19-11-2023 | www.navatelangana.com

# ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్‌లు అందించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ-నర్సాపూర్

సాధారణ ఎన్నికల సమయం సమీపిస్తున్నందున బీఎల్ఓలు ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్ సమాచార స్లిప్ తోపాటు ఓటర్ గైడ్, సి విజిల్ కరపత్రాలను ప్రతి ఓటర్‌కు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సందర్శించి ఓటర్ సమాచార స్లిప్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్‌లు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు 200 ఓటర్ సమాచార స్లిప్‌లు పంపిణీ చేస్తే త్వరితగతిన పూర్తవుతాయన్నారు. ఓటర్ అందుబాటులో లేకపోతే కుటుంబ సభ్యులకు మాత్రమే అందించాలని ఒకరు స్లిప్‌ను వేరొకరికి అందించవద్దని బీఎల్ఓలకు, సూపర్వైజర్లకు సూచించారు. ఓటర్ నుంచి సంతకం లేదా వేలిముద్ర తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రతి ఓటర్‌కు సి విజిల్ ఆప్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 పై అవగాహన కలిగించాలన్నారు. ఎప్పటికప్పుడు సెక్టార్ అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బీఎల్ఓలు, బి ఎల్ఏ సూపర్వైజర్లు రాజకీయ పార్టీల బూతుల ఏజెంట్లకు సమాచారం అందించాలని తెలిపారు. ఓటర్ లీస్ట్ నమోదు ప్రకారం



ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఆర్ఐ ఫైజల్, సూపర్వైజర్ విజయలక్ష్మి, బీఎల్ఓ మౌనిక ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## కలెక్టర్‌కు ఓటరు సమాచార స్లీప్‌ను అందజేసిన బిఎల్ఓ



నవతెలంగాణ-మెదక్

సాధారణ ఎన్నికలు 2023 నియమావళిలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు బిఎల్ఓ స్వాతి ఓటరు సమాచార స్లీప్, ఓటరు గైడ్, సి-విజిల్ కరపత్రాన్ని అందజేశారు. మెదక్ నియోజక పరిధిలోని కలెక్టర్ కార్యాలయ నివాస సముదాయం, పోలింగ్ కేంద్రం 212లో ఓటరుగా కలెక్టర్ తన పేరును నమోదు చేసుకున్నారు. ఈ నెల 30న కలెక్టర్ ఓటు వేసేందుకుగాను ఓటర్ సమాచార స్లీప్‌ను ఎన్నికల సిబ్బంది అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, తహసీల్దార్ నారాయణ, బిఎల్ఓ సూపర్వైజర్ సంతోష్, మహేందర్, నవీన్ పాల్గొన్నారు.

## ఇంటింటా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం అన్నింటిలో వెనుకబడ్డదని. ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎండి నసీరుద్దీన్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, జాల శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, బండారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని అప్పాజీపల్లి, వరిగుంతం కుడిచెరువు తండాలకు చెందిన 100 మంది శనివారం కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్న ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా పాలించిన సీఎం కేసీఆర్ ప్రజలకు ఏంచేశారని ప్రశ్నించారు. అనంతరం సుహాసిని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, నాయకులు సుధీర్ రెడ్డి, రవీందర్ గౌడ్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి కోసం తనయుడి ప్రచారం

నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని పలు గ్రామాల లో సాధారణ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉధృతం చేసింది. ఇటీవల కత్తి పోటుకు గురై ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మెదక్ ఎంపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తరపున ఆయన తనయుడు కొత్త ప్రిథ్వీ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుసేన్‌లు ప్రచారం నిర్వహించారు. వీరితో పాటు జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, ఎంపిపి సబిత రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, స్థానిక సర్పంచులు, నాయకులు ప్రచారం చేపట్టారు. నర్సంపల్లిలో సర్పంచ్ భారతమ్మ సత్యం, పెద్ద తాండాలో చత్రియా నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్, వల్లూరులో ఆనంద్ దాస్ మహేశ్వరి, భీంరావ్ పల్లిలో సర్పంచ్ ఎల్లమ్మ, నార్సింగి మండల కేంద్రంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తమ్మారెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి ల అధ్యక్షతన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారం నిర్వహించిన గ్రామాలు జన సంద్రంతో గులాబిమయంగా మారాయి. ఈ సందర్భంగా ప్రిథ్వీ మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి



గెలుపు నిశ్చయమైందని తెలిసి ఆయనపై దాడి చేశారన్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ ఇచ్చిన ఒక్క హామీ కూడ నెరవేర్చకుండా మళ్ళీ మోసపూరిత మాటలతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. ఫారూఖ్ హుసేన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాగా, నర్సంపల్లి, వల్లూరు, భీంరావ్‌పల్లిలో కొందరు ఇతర పార్టీలకు చెందిన యువకులు గతంలో ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించి రభస చేయడానికి ప్రయత్నించగా సముదాయించి శాంతింపజేశారు.

# మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-చిన్నశంకంపేట

చిన్న శంకరంపేట మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి పద్మ దేవేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. శనివారం మిర్జాపల్లి, మిర్జాపల్లి తండా, కామారం, కామారం తండా, అంబాజీపేట, సంగాయపల్లి, టీ మాందాపూర్ గ్రామాలలో ఎన్నికలలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ గెలవబోతున్నట్లు జోస్యం చెప్పారు. సీసీ రోడ్డు, బీటీ రోడ్డు, కరెంటు వైరు మీటర్‌కు తేడా తెలవని మైనంపల్లి రోహిత్ గ్రామాలను అభివృద్ధి ఎలా చేస్తారన్నారు. చదువుకునే పిల్లగాన్ని తీసుకొచ్చి రాజకీయాలలో దించితే ప్రజలకు సేవ ఎలా చేస్తారన్నారు. ప్రజల బాగోగులు



తెలుసుకోవడానికి ఐదు సంవత్సరాల కాలం గడుస్తుందని, నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రచార సభలో జడ్పిటిసి మాధవి రాజు, ఏకే గంగాధర్ రావు, మేడం బాలకృష్ణ, పోతరాజు రమణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తాగే నీరు కూడా దొరకవు

- ఎమ్మెల్యే అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కనీసం తాగడానికి కూడా మంచి నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని శేరి పల్లి గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమానికి వచ్చిన పద్మ దేవేందర్ రెడ్డికి మంగళ హారతులు, బోనాలు, డప్పు చప్పులతో, వీర తిలకం దిద్దుతూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో పద్మకు మంచి ప్రజాదరణ లభించింది. అనంతరం పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఎన్నో సంక్షేమ పథకాలను పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టో ప్రతి ఒక్కరికి లాభదాయకంగా ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. ఈ



కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెప్యాల మల్లేశం, ఎంపీటీసీ సంతోష, జెడ్పిటిసి మాధవి రాజు, నార్సింగి వైస్ ఎంపీపీ సుజాత, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, టిఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, ఏ కే గంగాధర్ రావు, మ్యాడం బాలకృష్ణ, సుదర్శన్ రావు, కుమార్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్

నవ తెలంగాణ-నర్సాపూర్



యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు వై ఫర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఓటు వేయడమే కాకుండా కుటుంబ సభ్యులను వృద్ధులను ఓటు వేయించే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఎటువంటి కానుకలు తీసుకోకుండా నచ్చిన వ్యక్తులకు నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, డిఎస్ఓ రాజిరెడ్డి ఉన్నారు.

## పేదల సంక్షేమం కోసం పాటుపడేది బీఆర్ఎస్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తూ సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్ ప్రజలను కోరారు. శనివారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ గెలిస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెలుతుందని, అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-వెల్దుర్తి



రానున్న ఎన్నికల్లో నర్సాపూర్ గడ్డపై మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని ఉప్పు లింగాపూర్ ఎద్దుల పల్లి శెట్టిపల్లి బండ పోసానిపల్లి కుకునూరు దామరంచ తదితర గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ అమలు పరచిన సంక్షేమ పథకాలను అమలు తీరును మరొక్కసారి గుర్తు చేశారు. రైతు బీమా, పంట రుణాలు, 24 గంటల కరెంటు, ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, ఉచిత కంటి పరీక్షలు వంటి పథకాలను సబ్బండ వర్గాలకు అందజేశామన్నారు. గ్రామ గ్రామాన సునీత లక్ష్మారెడ్డికి మహిళలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## కుంట శిఖంలో నిర్మాణాన్ని ఆపాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



గ్రామంలోని ఎల్లారెడ్డి కుంట శిఖంను ఆక్రమించుకుని అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని ఆపాలంటూ గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీ కాళ్ళకల్‌లో హైవే రోడ్డుకు సమీపంలో ఎల్లారెడ్డి కుంట ఉంది. కాగా గతంలోనే కాలురాం చౌదరి అనే వ్యక్తి కుంట శిఖంను కొనుగోలు చేసి అందులో నిర్మాణం చేపడుతుండగా దానిని గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో పనులను నిలిపివేశారు. కాగా కాళ్ళకల్ గ్రామానికి చెందిన మరో నాయకుడు స్థలాన్ని కొనుగోలు చేసి తిరిగి కుంట శిఖంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని గ్రామ ప్రజలు పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డి కుంట శిఖంలో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేశారని, ఇప్పుడెందుకు నిర్మాణ పనులను నిలిపివేయడంలేదన్నారు. వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయితీ కార్యదర్శి రాజును వివరణ కోరగా కుంట శిఖంలో నిర్మాణ పనులు జరుగుతున్నట్లు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారని విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## హరీశ్‌రావుకు లక్షన్నర మెజారిటీ లక్ష్యం



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకి లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నామని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం నంగునూరు మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కోనాయిపల్లి, ముండ్రాయి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సోసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచులు ఆరగొండ వెంకటేశం, బెంద్రం కమలాకర్ రెడ్డి, ఉప సర్పంచులు, ఎంపీటీసీ నిమ్మ రవీందర్ రెడ్డి, జాజల సుమలత చందు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి,దువ్వల మల్లయ్య, రాగుల సారయ్య, మహిపాల్ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, గోవిందారం రవి, పురేందర్, గుండెల్లి రాజయ్య, తిరుపతి రెడ్డి, చిన్న రాజయ్య, మహిళా నాయకురాలు గుడికందుల పద్మ రాములమ్మ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తో మాత్రమే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-జగదేవపూర్

బీఆర్ఎస్‌తో మాత్రమే అభివృద్ధి సాధ్యమని రైతు మండల ప్రధాన కార్యదర్శి అలెటి లోలాకర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో రైతు మండల ప్రధాన కార్యదర్శి అలెటి లోలాకర్ రెడ్డి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు.కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి గజ్వేల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు.

## జూట్ బ్యాగులపై ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యం తో శాస్త్రిత్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జూట్ బ్యాగ్ పై ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ గడ్డం సుదర్శన్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో నాలుగు వారాల శిక్షణ ఉంటుందని, డిసెంబర్ 4 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. జూట్ లంచ్ బ్యాగ్, జూట్ పర్స్, జూట్ ఫైల్స్, జూట్ ఫోల్డర్లు, జూట్ లగేజ్ బ్యాగ్, జూట్ ల్యాప్టాప్ బ్యాగ్ మరియు మరో 10 రకాలు ఈ ప్రోగ్రామ్లో నేర్పిస్తారనీ, కార్యక్రమం పూర్తయిన తర్వాత సర్టిఫికేట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జూట్ వ్యాపారం ఎలా ప్రారంభించాలో కూడా బోధిస్తామనీ, బ్యాంకు రుణం పొందడానికి రిజిస్ట్రేషన్ , నమూనా ప్రాజెక్ట్ నివేదిక మార్గదర్శకత్వం చేయబడుతుందనీ తెలిపారు. మరింత సమాచారం కోసం 8978649108 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## సీఎం కేసీఆర్ వైపే ప్రజలు



నవతెలంగాణ-మర్కుక్

కేసీఆర్, బీఆర్ఎస్ పాలనపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ప్రజలందరూ సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ పెద్దలు, యువకులతో కలిసి కేసీఆర్ మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర కేసీఆర్‌దే అన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరి ముఖంలో ఆనందాన్ని నింపేది తెలంగాణ ప్రభుత్వమన్నారు. గ్రామ బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, బాపురెడ్డి, మహేష్ రెడ్డి తదితరున్నారు.

## భర్త గెలుపు కోసం భార్య ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-వట్‌పల్లి

అందోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌కు మద్దతుగా ఆయన సతీమణి పద్మ ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మండలంలోని మెడికుంద గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, ఈ ఎన్నికల కోసం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని ప్రజలకు క్లుప్తంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను నమ్మి మోసపోవద్దన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేసే చంటి క్రాంతి కిరణ్‌నే మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆమె వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, వట్‌పల్లి సర్పంచ్ సురేఖ బుద్ధి రెడ్డి, తాజా మాజీ ఈఎంసీ డైరెక్టర్ మధు, భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి కోసం తనయుల ప్రచారం

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని చిట్కుల్, బం జారా తండా, బద్ర్య తండాలలో శనివారం సునీత లక్ష్మారెడ్డి తనయుడు వాకిటి శశిధర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఒక ఛాన్స్ ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే సునితమ్మను గెలిపిస్తాయన్నారు. ఆదరణ పొందిన యువకులు కార్యకర్తలు నాయకులు కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విశ్వంబర స్వామి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, సర్పంచులు గోపాల్ రెడ్డి, మంతప్ప, రాకేష్, యాదగిరి, సీని యర్ నాయకులు మధుసూ దన్ రెడ్డి, మాణిక్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సంఘ గౌడ్, ఎంసి విఠల్ పా ల్గొన్నారు.





నవతెలంగాణ -నర్సాపూర్

కారు గుర్తుకు ఓటు వేసి మా అమ్మను గెలిపించు తల్లి అని శనివారం శివంపేట మండల పరిధిలోని అలీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి కొడుకు శ్రీనివాసరెడ్డి ఓటర్లకు కోరారు. తల్లికి మద్దతుగా అల్లిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు.

# పని చేసే వాళ్లకే పట్టం కడతారు

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-టేక్మాల్

పనిచేసే వాళ్ళకి ప్రజలు పట్టంకట్టి పూల వానలు, మంగళహారతులు, మేళతాళాలతో గ్రామాలలో ఆహ్వానాలు పలుకుతున్నారని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చంద్రు తాండ లక్ష్మణ్ తాండ అర్చనపల్లి గ్రామాలలో పర్యటించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజల్లో ఎంతోమంది నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారని, ఎంతోమందిని చూసినా ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకునే నాయకుడిని గుర్తుంచుకుంటారన్నారు. గత ఐదు సంవత్సరాలు నుంచి చంద్రుతాండాలలో వివిధ పనుల రూపంలో దశలవారీగా రూ.12 కోట్లు కేటాయించి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించామన్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించామన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఏకమై కేసీఆర్‌ను ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించినందుకే ప్రజలు తమ అభిమానాన్ని చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, మాజీ జెడ్పిటిసి ముక్తార్ బాబా, మాజీ కోఆప్షన్ సభ్యులు సలీం, సర్పంచ్లు స్రవంతి సర్దార్, అశోక్ స్వరూప, రమేష్ నాయక్ సోహన్, గణేష్, సర్పంచ్ శివకుమార్, సుప్రజా భాస్కర్, వరలక్ష్మి, కల్పనా సిద్ధన్న, షబానా, మండల ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, గోవిందా చారి, మాణిక్యం, ఎంపీటీసీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

నవతెలంగాణ-చిన్నకోడూరు

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, చిన్నకోడూరు ఎంపీపీ మాణిక్య రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా బీఆర్ఎస్‌కి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. సిద్దిపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన నాయకులు హరీశ్‌రావు అని సిద్దిపేటను మరింత అభివృద్ధి చేసుకోవాలంటే 7వసారి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రం, మేడిపల్లి గ్రామ సర్పంచ్ సరిత సంపత్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, పిఏసిఎస్ చైర్మన్లు సదానందం గౌడ్, ములుకల కనకరాజు పాల్గొన్నారు.



## కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

- జిల్లా విద్యాధికారి శ్రీనవాస్ రెడ్డి

నవతెలంగాణ-నంగునూరు

కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నంగునూరు ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, డిజిటల్ విద్యాబోధన, మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. పభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. రాబోయే పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి పౌష్టికాహారంతో కూడిన భోజన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోట్టిపర్తి రామస్వామి గౌడ్, పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్ వేముల రాజమౌళి, ఉపాధ్యాయులు డి.రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్, హరీశ్‌రావులే 420లు



నవతెలంగాణ-నంగునూరు

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు లే 420 వ్యక్తులంటూ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. శనివారం నంగునూరులో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, రాంపూర్ ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు నిన్న విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను 420 మ్యానిఫెస్టో అని అనడం సిగ్గు మాలినతనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు దఫాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్కహామీని అమలు చేయని, మాటకు కట్టుబడి ఉండే కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను విమర్శించడం విడ్డురంగా ఉందన్నారు. గత పదిసంవత్సరాలు పాలనలో ఇచ్చిన హామీలన్నీ అమలుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు.పదేండ్లలో ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలుచేయని బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ విమర్శించే నైతికత లేదన్నారు.కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ లు నాలుకను అదుపులో పెట్టుకుని మాట్లాడకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చెలికాని యాదగిరి యాదవ్, అనరాజు నాగరాజు,బొల్లు సంజీవులు,జాప తిరుపతి, దేవులపల్లి చింటూ, విక్రమ్ రెడ్డి,బొంగోని సతీష్ గౌడ్, హరిప్రసాద్,పాకాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మ చొరవతోనే రాష్ట్ర ఏర్పాటు

నవతెలంగాణ-జహీరాబాద్

సోనియమ్మ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని యావత్ ప్రపంచానికి తెలుసని కర్ణాటక రాష్ట్ర మంత్రులు ఈశ్వర్ ఖండ్రే, రహీంఖాన్‌లు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సామాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఏ. చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కుటుంబం అన్ని విధాల అవినీతిలో పూడుకపోయిందని ఆరోపించారు. ధనిక రాష్ట్రాన్ని పదేండ్లలో నష్టాల్లోకి నెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పాలన వల్ల పుట్టబోయే పసి పాప మీద కూడా ఐదు లక్షల అప్పు ఉన్నదని ఎద్దేవా చేశారు. 150 గ్రామాల్లో తాము పర్యటించామని.. సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారెంటీలను అందరూ నమ్ముతున్నారన్నారు. కాబటిరీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, గిరిధర్‌రెడ్డి, అశోక అప్పారావు, సాయిలు, ఆశప్ప , సతీష్ ,గౌని శివకుమార్, కాజా మియా, మహమ్మద్ లుక్మాన్ శ్రీనివాస్ రెడ్డి, రాములు , నవీన్ ,అక్బర్ ,నర్సింలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ స్లిప్ అందనివారు టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ఓటర్ సమాచార చీటీ అందనివారు 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ ద్వారా లేదా బూత్ లెవెల్ ఆఫీసర్‌ని సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ వారు జారీ చేసిన ఓటరు అవగాహన కరపత్రాన్ని విడుదల చేశారు. సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి సిద్దిపేట జిల్లాలోని ఇంటింటికి ఎన్నికల బూత్ లెవెల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్ సమాచార చీటీని పంపిణీ చేస్తున్నామని, అదే విధంగా ప్రధాన ఎన్నికల అధికారి పంపిన ఓటర్ అవగాహన కరపత్రాన్ని కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఓటర్ సమాచార చీటీలో ఓటరు నియోజకవర్గం, గ్రామం, పోలింగ్ కేంద్రం, ఓటర్ ఐడి కార్డు నెంబర్, ఎన్నికల సంఘం వెబ్సైట్, ఓటరు హెల్ప్‌లైన్ నెంబర్ 1950, ఎన్నికల పోలింగ్ తేదీ 30.11.2023 వివరాలు ఉన్నాయన్నారు. అలాగే ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికంగా నిర్భయంగా, ఎలాంటి భయం లేకుండా సరైన అభ్యర్థికి ఓటు వేయాలని, డబ్బులు తీసుకోవడం వంటి ప్రలోభాలకు లొంగి ఓటు వేయవద్దన్నారు.



# చెరకు తరలింపును అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ చక్కర పరిశ్రమల్లో క్రషింగ్ ప్రారంభించడంలో చొరవచూపని ప్రభుత్వం.. ఇక్కడి చెరకును ఇతర రాష్ట్రాల్లోని పరిశ్రమలకు విక్రయించుకుంటే వాహనాలను అడ్డుకోవడం హేయమైన చర్య అని సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్, కొండల్‌రెడ్డి, నరసింహారెడ్డి, పడాల్ జ్యోతి, విశ్వనాథ్ యాదవ్‌లు అన్నారు. పచ్చతోరణం హెూటల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలకు చెరకును తరలిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం తగ్గుతున్నది జీవోలు విడుదల చేయడం విడ్డూరంగా ఉన్నదన్నారు. గత మూడు నెలల నుంచి చెరకు పరిశ్రమను ప్రారంభించాలని, రైతులకు బకాయి డబ్బులను చెల్లించాలని ఎన్నో దఫాలుగా ఉద్యమించినా స్పందించని రాష్ట్ర ప్రభుత్వం.. నేడు ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అప్ కీ బార్ కిసాన్ సర్కార్ అని నినాదాలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్.. జహీరాబాద్ చెరకు రైతుల గురించి.. చక్కెర పరిశ్రమ గురించి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. చక్కర పరిశ్రమలో గానుగను ప్రారంభించిన తర్వాతనే.. జహీరాబాద్లో అడుగు పెట్టాలన్నారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో మార్కెట్ వద్ద పోలీసులు ఆపిన చెరకు లారీలను సామాజిక ఉద్యమకారులు అక్కడికి వెళ్లి విడిపించారు. తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దు చేయాలని సూచించారు. జీవోలో రాష్ట్రంలోని గణేష్, గాయత్రి, కష్ణవేణి పరిశ్రమలకు చెరుకురో తరలించాలని కేటాయించారు తప్పా.. రైతులకు మద్దతు ధర ఎంత ఇస్తారు.. హార్వెస్టింగ్ ట్రాన్స్పోర్ట్ ఎవరూ భరిస్తారు, టోల్‌గేట్‌లు ఎవరు భరిస్తారన్న విషయాన్ని కనీసం రైతులతో చర్చించకుండా జీవో విడుదల చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న హరీశ్‌రావుకు పలుమార్లు ఇక్కడి సమస్యలు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కాగా అసిస్టెంట్ క్రేన్ కమిషనర్ రాజశేఖర్ జీవోలు రద్దు చేసేందుకు సాయ శక్తుల కషి చేస్తానని చెప్పడంతో.. ఆందోళనను విరమించారు. ఈ సమావేశంలో విశ్వనాథ యాదవ్, అశోక్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



# అమీన్‌పూర్ రూపురేఖలు మార్చాం

- రూ.110 కోట్లతో ఐదు రిజర్వాయర్లు నిర్మించాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజలకు పారదర్శక పాలనను అందిస్తూ, ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన బిఆర్ఎస్ పార్టీని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రతీ ఒక్కరూ బలపరచాలని పటాన్చెరు ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతో అమీన్‌పూర్ గ్రామపంచాయతీని మున్సిపాల్టీగా చేయడంతో పాటు నాలుగేండ్లలో రూ.150 కోట్లతో మౌలిక వసతులు కల్పించి రూ.120 కోట్లతో ఐదు రిజర్వాయర్లను నిర్మించామన్నారు. అవినీతికి అరాచకానికి చిరునామాగా నిలిచే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా మేనిఫెస్టోను అమలు చేసిందా అని ప్రశ్నించారు. కొనసాగుతున్న అభివద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో నిర్వహించిన రోడ్డు షోకు ప్రజల నుండి అపూర్వస్పందన లభించింది. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నందారం నరసింహా గౌడ్, పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి చేసినవారిని ఆదరించాలి

- ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-కొండపాక

ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎన్నడూ కనపడకుండా ఎన్నికల సమయంలో కనబడే నాయకులకు ఓటు వేస్తే మురిగిపోతాయని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. కేసీఆర్‌కు మద్దతుగా శనివారం మండలంలోని కొండపాక, తిమ్మారెడ్డిపల్లి, రవీంద్ర నగర్, వెలికట్ట, జప్తి నాచారం, దమ్మకపల్లి, దుద్దెడ గ్రామాల్లో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్‌లతో కలిసి ప్రతాపరెడ్డి రోడ్ షో నిర్వహించారు. వారికి గ్రామాల్లో మహిళలు బోనాలతో డప్పు చెప్పులతో ఊరేగించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మహదేవ్, జెడ్పిటిసి సభ్యురాలు అశ్విని, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు సాయి బాబా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్, రైతుబంధు కోఆర్డినేటర్ దుర్గయ్య, పీఏసీస్ డైరెక్టర్ సురేందర్ రావు ఉన్నారు.



## మండలంలో భారీ మెజార్టీ తీసుకొస్తాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

మండలంలో సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ తీసుకొస్తామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు అన్నారు. శనివారం మండలంలో షేర్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే 14 రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రం లో బీఆర్ఎస్ సైనికులు తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలు నీటిమూట లేనని, వారికి మాటలు తప్ప చేతలు తెలియవన్నారు. ఎంపీపీ అమరావతి, జడ్పీటిసి మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటెస్ గౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణా , రైతు బంధు సమితి మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, సర్ప ంచ్ దివ్య దయాకర్ రెడ్డి, మండల సభ్యులు వెంకట్ నర్సింహారెడ్డి, రవీందర్ రెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పండారి రవీందర్ రావు, చంద్రమోహన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, సర్పంచ్ బాపిరెడ్డి, డైరెక్టర్, నర్సింలు, శివ కుమార్, మోహన్ బాబు, రవీందర్ గౌడ్, సాజిద్ పాల్గొన్నారు.

### మీకు తెలుసా !



## డిప్యూటీ సీఎం, డిప్యూటీ స్పీకర్‌గా జగన్నాథరావు

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో సి.జగన్నాథరావు 1967, 1972, 1983వ సంవత్సరాల్లో మూడుసార్లు కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సీఎంలు టి.అంజయ్య, భవనం వెంకట్‌రావు, కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి మంత్రి వర్గంలో మంత్రి పదవి చేపట్టారు. ఈయన శాసన మండలికి కూడా ఎన్నికయ్యారు. కొంతకాలం డిప్యూటీ సీఎంగా పని చేశారు. డిప్యూటీ స్పీకర్‌గా కూడా ఆయన కొంతకాలం వ్యవహరించారు.

## ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు అదనపు సెలవు ప్రకటించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు అదనపు సెలవులు ప్రకటించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రంగారావు అన్నారు. శనివారం అక్బర్ భూంపల్లి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 29, 30 తేదీలలో ఎన్నికల విధులు నిర్వర్తించి అర్ధరాత్రి పూట తమ నివాసాలకు వెళ్లే ఉద్యోగులకు మరుసటి రోజు డిసెంబర్ 1న అదనపు సెలవు ప్రకటించాలన్నారు. ఎస్టీయూ సభ్యత్వ నమోదులో భాగంగా శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండలంలో సభ్యత్వ నమోదు చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచకొండ భూపాల్, మండల అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి చందా రాజేశం, అశోక్ పాల్గొన్నారు.

## ఎన్నికలు ఏదైనా హరీశ్‌రావుదే గెలుపు

- సూడా చెర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



ఎన్నికలు ఏదైనా హరీష్ రావుదే గెలుపు అని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో హరీశ్‌రావుకు మద్దతుగా సూడా చెర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీ దేవి రామచంద్రరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్‌రావు సహకారంతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, ఇది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం పడుతుందని అన్నారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వుతారని, సిద్దిపేటలో హరీశ్‌రావుకు లక్ష 50 వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. గ్రామ కుల సంఘాలు బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, వైస్ ఎంపీపీ యాదయ్య, సర్పంచ్ కెదారి సదాశివరెడ్డి, ఎంపిటిసి ఎర్ర ఎల్లం ,ఉప సర్పంచ్ ఎల్లవ్వ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు ,షాదుల్, మహేష్, నవీన్, ప్రశాంత్ ,కిషన్, ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన వార్డు మెంబర్



నవతెలంగాణ-మద్దూరు: మండల కేంద్రానికి చెందిన 6వ వార్డు మెంబర్ సల్మా అజారుద్దీన్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, జనగామ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ ఖజా ఆరిఫ్, బీఆర్ఎస్ మద్దూరు మండల ఇంచార్జ్ కృష్ణారెడ్డి, మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వరుసగా చేరికలు సాగుతున్నాయి. దుబ్బాక మండలం బల్వంతాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ 1, 2వ వార్డ్ మెంబర్లు దండుగుల యాదగిరి, దున్నపోతుల కనకయ్య శనివారం దుబ్బాక మండల పరిశీలకులు యెల్లు రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు కిషన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి యేళ్ల రవీందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓటు వేయవద్దని, దుబ్బాక అభివృద్ధి సీఎం కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగర రాజయ్య, మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు సాయి, పడిగే యాదగిరి ,దండు ఎల్లయ్య, దండు కృష్ణ, మూర్తి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నాచగిరిలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో కార్తీకమాస మొదటి శనివారం సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు, స్వామివారికి నిజఅభిషేకం, నిత్యకల్యాణం నిర్వహిస్తున్నామని స్వామివారి సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారన్నారు.

# ఊర్లు పోతాయనడం ఉట్టి పుకార్లే

- ఓటమి భయంతోనే దుష్ప్రచారాలు
- మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

**నవతెలంగాణ-తొగుట**

దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయమైందని, ఓటమి భయంతోనే ప్రతిపక్ష నాయకులు గ్రామాలు పోతాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కార్యకర్తల సమావే శంలో మాట్లాడుతూ గత ఉపఎన్నికల్లో అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేసిన రఘునందన్‌రావు మరోసారి గెలవడానికి కుట్రలకు పాల్పడుతున్నారు. శుభం పలక మంటే నోరు తెరిస్తే చాలు కాంగ్రెస్, బీజేపీ నాయకులు వెంకటరావుపేట, చందాపూర్, లింగాపూర్, ఎల్.బంజేరుపల్లి, జప్తిలింగారెడ్డిపల్లి, చెప్యాల, లింగంపేట, రాంపూర్, తొగుట తదితర గ్రామాలు పోతాయని దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు రేకెత్తిస్తున్నారన్నారు. మల్లన్న సాగర్ నిర్మాణం చేసుకున్నా కూడవెల్లి వాగులోకి, చెరువు కుంటల్లోకి మల్లన్న సాగర్ నీళ్లు వస్తున్నాయి. ఈ సందర్భంలో ఊర్లు పోతాయని పుకార్లు లేపడం ప్రజలను తప్పు దారి పట్టించడం సిగ్గుచేటన్నారు. మండల



బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సిద్ధిపేట ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకర వర్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు పాల లక్ష్మణ్ గౌడ్, పాత్కుల వెంకటేశం, డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, ఈదుగాళ్ళ పర్శరాములు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ విజయం ఖాయం



**నవతెలంగాణ-దుబ్బాక రూరల్**

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల ఆశలు గల్లంతు అవ్వడం ఖాయ మని, ఈసారి దుబ్బాక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి దే విజయమని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు యెల్లు రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకు లు ఆటకారి ప్రవీణ్, తంగళ్ళపల్లి మురళి కాంగ్రెస్‌కి చెందిన సీనియర్ నాయకులు గంట మల్లయ్య బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## రెడ్డి కార్పోరేషన్‌పై హర్షం



**నవతెలంగాణ-బెజ్జంకి :** రాష్ట్ర కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని పొందుపర్చిన అంశంపై మండల రెడ్డి జేఏసీ నాయకులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుచేస్తామని ప్రకటించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి, పోతిరెడ్డి రాజశేఖరరెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, మిట్టపల్లి చెన్నారెడ్డి, నారెడ్డి సుదర్శన్ రెడ్డి, ఎల్కంటి తిరుపతి రెడ్డి, పుర్మ నారాయణ రెడ్డి, ఐలేని మహేందర్‌రెడ్డి, పడిగేల నరసింహ రెడ్డి, నిమ్మ లింగారెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన ఆటో యూనియన్ కార్యవర్గం



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల కేంద్రం లోని స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొనారు.

# కేసీఆర్ నేతృత్వంలో గణనీయమైన అభివృద్ధి

**నవతెలంగాణ-గజ్వేల్ :** సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి చెందుతుందని స్థానిక కౌన్సిలర్ దుంబాల లక్ష్మి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం పజ్ఞపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డ్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపిస్తామని హామీ ఇస్తున్నారన్నారు. ప్రజ్ఞపూర్ మున్సిపల్‌లో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని గతంలో గజ్వేల్ నుంచి ప్రజ్ఞపూర్ వెళ్లే రోడ్డు సింగల్ రోడ్డుగా ఉండేదని ఇప్పుడు డబల్ రోడ్డు, రింగ్ రోడ్డుగా నిర్మాణం సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమయ్యిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞపుర్ హైదరాబాద్‌కు ధీటుగా ముందుకు వెళు తుందని మునుముందు మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.



ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ వెంటే జనం ఉన్నారని, ప్రతి పక్షాల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారేంటీ పథకాలు, బీజేపీ హామీలు మాటలు నీటి మూటలే అని, హామీలు ఇవ్వడం తప్పా ఆచరణలో ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, సీనియర్ నాయకులు ఉమర్, బొగ్గుల సురేష్, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రజా సంఘాలు బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలి



**నవతెలంగాణ-సిద్దిపేట**

సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ ఎన్నికల్లో విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా సంఘాలు బలపర్చిన పెద్దసాయిగారి శ్రీకాంత్‌ను గెలిపించాలని ఉద్యమకారులు సత్తయ్య, సిద్దిపేట నిరుద్యోగ జెఏసి నాయకులు యుగేందర్, బిక్షపతి పిలుపునిచ్చారు. శనివారం వివిధ విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా సంఘాల అధ్వర్యంలో రంగధాంపల్లి అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించి అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దసాయిగారి శ్రీకాంత్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల కాలంలో అధికార బీఆర్ఎస్ నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కాలయాపన చేస్తూ నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు కారణమయ్యారన్నారు.. సిద్దిపేట అసెంబ్లీ పరిధిలో భూములను కోల్పోయిన రైతులకు పరిహారం అందించకుండా అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు విజయ్ కుమార్, రాజ్ కుమార్, ప్రశాంత్, పునేందర్, పీడీఎస్.యు, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మహేష్, అనిల్, పిడిఎం బాధ్యుడు దుర్గరాములు , నాయకులు వెంకట్, వంశీ, తిరుపతి పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తాం

నవతెలంగాణ-జిన్నారం

ఒక్క అవకావం ఇస్తే.. ఐదేండ్లు సేవకులుగా ఉండి అభివృద్ధి చేస్తామని పటాన్చెరు నియోజకవర్గ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా ఆయన సతీమణి నీలం కవిత ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని అండూర్, ఇమామ్ నగర్, రాళ్లకత్వ, సోలక్పల్లి, దాది గూడెం,ఊట్ల, మంగంపేట్, కొడకంచి, లక్ష్మీపతి గూడెం, వావిలాల గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ.. పటాన్చెరు బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధుకు ప్రజల్లో వస్తున్న స్పందనకు కొన్ని శక్తులు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## Format C-1

(For candidate to publish in Newspapers,TV)

**Declaration about Criminal cases:**

(As per the judgment dated 25th September,2018 of the Hon'ble Supreme Court in WIP(Civil) No.536 of 2011 ( Public Interest Foundation &Ors. Vs Union Of India & Anr,)

| | | |
|---|---|---|
| Name and address of Candidate | : | **NEELAM @ NILAM MADHU** |
| Name of Political Party | : | **BAHUJAN SAMAJ PARTY** |
| Name of Election | : | **General Legislative Assembly Election 2023** |
| Name of Constituency | : | **040- PATANCHERU** |

**I NEELAM @ NILAM MADHU, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents**

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of the court | Case no. and dated | Status of case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) | |
|---|---|---|---|---|---|
| 1. | Hon'ble JFCM at Sangareddy | FIR No 477/2023 PS - Ameenpur | Investigation stage | Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC | Complained by Constable On 30th Sep 2023 at 10.30 am Neelam Madhu with 35 members took procession without permission |
| 2. | Hon'ble JFCM at Sangareddy | FIR No 691/2023 PS - Patancheru | Investigation stage | Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC | Complained by Head Constable that on 30th Sep 2023, Neelam Madhu and Associates gathered at Mythri Ground and moved under rally through National High Way - 65 firing Crackers. |
| 3. | Hon'ble JFCM at Sangareddy | FIR No 85/2023 PS - Jinnaram | Investigation stage | Section 147, 148, 109, 452, 324, 306/511 r/w Section 149 of IPC | Kummari Prabhakar complained that Neelam Madhu Mudiraj abused him and threatened with dire consequences. |
| 4. | Hon'ble JFCM at Sangareddy | FIR No 284/2023 PS - Patancheru | Investigation stage | Section 120B, 420, 468, 471, 447, 427, 506 r/w Section 34 of IPC | Dispute between the Directors of yoga sai Health Resources. No direct allegation against Neelam Madhu, Complainant claims that local sarpanch Neelam Madhu is involved |
| 5. | Hon'ble JFCM at Sangareddy | FIR No 191/2023 PS - Patancheru | Investigation stage | Section 188, 290 of IPC and Section 3 of PDPP Act | For displaying the banner on National Highway 65 causing hindrance to the flowing traffic |
| 6. | Hon'ble JFCM at Sangareddy | FIR No 192/2023 PS - Patancheru | Investigation stage | Section 143, 332, 506, 188, 109 r/w Section 149 of IPC | Obstructing the removal of Flexies and Hoardings which were placed beside the road of Patacheru to Isnapur |
| 7. | Hon'ble JFCM at Sangareddy | FIR No 338/2022 PS - Patancheru | Investigation stage | Section 420, 406, 120B, 447 of IPC | Complaint filed disputing the authority of execution of Sale Deed in favour of Neelam Madhu |
| 8. | Hon'ble JFCM at Sangareddy | FIR No 149/2022 PS - Patancheru | Investigation stage | Section 120B, 420, 406, 504, 416, 423, 464, 471, 506 r/w Sec 34 of IPC | Complainant P. Venugopal disputed the Authority of another Director for selling the Plot in favour of Neelam Madhu. |
| 9. | Hon'ble JFCM at Sangareddy | FIR No 687/2021 PS - Patancheru | Investigation stage | Section 420 of IPC | Sale of Plot to Neelam Madhu by Bhasker Reddy, subsequently Neelam Madhu sold the same to others. In Charge Sheet Neelam Madhu's name is excluded as "no case against him" |
| 10. | Hon'ble JFCM at Sangareddy | FIR NO 376/2021 PS - Patancheru | Investigation stage | Section 447, 427, 504 & 506 of IPC | Alleged that she came to know that Neelam Madhu occupied the Plot and found some constructions |

**(B) Details about cases of conviction for criminal offeces**

| Sl. No. | Name of the court and Date(s) of order(s) | Descriiption of offence(s) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Nil | Nil | Nil |



# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలని డీఎస్పీ రఘు అన్నారు. శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్ర బలగాలతో డీఎస్పీ ఆధ్వర్యంలో హద్నూర్ పోలీసులు న్యాల్కల్ గ్రామంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కవాతు నిర్వహించినట్టు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్సైలు రామునాయుడు, రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ ధ్యేయం

నవతెలంగాణ-జిన్నారం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పనిచేస్తుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మిపతిగూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం బృందం కాంగ్రెస్ పార్టీ నేతలు గొల్ల ఆంజనేయులు యాదవ్, అవుసుల సురేందర్ చారి, గొల్ల నర్సింహులు, వెంకటేష్, రాములు, శ్రీనివాస్, సుధా కర్, హరి కృష్ణ, మహేష్, అనిల్, శ్రీకాంత్ లు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎ స్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఇంట్లో బీఆర్ఎస్ సంక్షేమ పథకం

నువతెలంగాణ-కంగ్టి

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని బీఆర్ఎస్ ఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్‌రెడ్డి కూతరు శ్రేయారెడ్డి అన్నారు. తన తండ్రికి మద్దతుగా సిర్గాపూర్ మండలంలోని చీమలపాడ్ గ్రామంలో శనివారం ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధిని.. తన తండ్రి భూపాల్‌రెడ్డి చేసి చూయించారన్నారు. కాబట్టి మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమ కట్టడాల కూల్చివేత



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కాజిపల్లి పారిశ్రామిక పంచాయతీ ప్రాంతం 181 సర్వేనెంబర్ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. జిన్నారం తాసిల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ ఆధ్వర్యంలో శనివారం కూల్చివేతలు చేపట్టారు. అక్రమ కట్టడాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

నవతెలంగాణ



## 23న పటాన్‌చెరులో సీఎం ప్రజా ఆశీర్వాద సభ

**నవతెలంగాణ-పటాన్‌చెరు**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 23న పటాన్‌చెరులోని ఎల్లెంకి కళాశాల సమీపంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. ఈ మేరకు సభ ఏర్పాట్లను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 ఎకరాల సువిశాల ప్రాంగణంలో పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. అన్ని గ్రామాల నుంచి సుమారు లక్షమంది కార్యకర్తలతో సభ నిర్వహించనున్నట్టు తెలిపారు.



## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**నవతెలంగాణ-హత్నూర**

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని నవాబ్‌పేట్ సర్పంచ్ మల్లేశం ఆధ్వర్యంలో నర్సాపూర్ బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన పలువురు సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరింత అభివృద్ధికి ముందుకు సాగాలంటే ఒక్క బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. హరిబాబు, ఉపసర్పంచ్ మల్లేష్, వార్డుమెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే దయతో వ్యవహరించాలి



**నవతెలంగాణ-ఐడీఏబొల్లారం**

విద్యార్థి దశనుంచే తల్లిదండ్రుల పట్ల దయతో వ్యవహరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి అన్నారు. జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ శనివారం నిర్వహించిన వాల్యూ ఎడ్యుకేషన్‌లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల కాళ్ళు కడిగి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు పట్ల దయతో వ్యవహరించాలని, సంస్కృతి, సంప్రదాయాలు విలువలు పాటించాలన్నారు. జాయ్ ఇంటర్నే షనల్ స్కూల్ సహ వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు మాట్లాడుతూ.. ఉన్నత విలువలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఆదరించి.. సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన తల్లిదం డ్రులకు కండ్లకు గంతలు కట్టి తమ పిల్లలను గుర్తించే బ్లయిండ్ పోలెడ్ ఆట ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మహిళలకు కాంగ్రెస్ పెద్దపీట

**నవతెలంగాణ-జోగిపేట**

కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని జోగిపేట మున్సిపల్ 17 వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. జోగిపేటలోని 16వ వార్డులో కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మహిళలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బృహత్కర ఎన్నికల మేనిఫెస్టోను తీసుకువచ్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నెలకు రూ.2500, 400కే గ్యాస్, వడ్డీలేని రుణాలు తదితర సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.

# కేసీఆర్‌తోనే కుల వృత్తులకు ప్రోత్సాహం

- అందోల్‌లో ఆత్మగౌరవానికి.. అహంకారానికి పోటీ
- ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**నవతెలంగాణ-జోగిపేట**

రాష్ట్రంలో కుల వృత్తులను ప్రోత్సహించింది కేసీఆర్ ప్రభుత్వమే అని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. స్థానిక శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో శనివారం అందోల్ నియోజకవర్గం స్థాయి ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే మొట్టమొదటి సారిగా ముదిరాజులకు ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందా... అందుకే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు, రైతు సంక్షేమమే ధ్యేయంగా కృషి చేశారన్నారు. అందోల్‌లో ముదిరాజ్‌లు తనకు మద్దతు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ముదిరాజ్‌ల డిమాండ్‌ల సాధనకు తాను ముందు ఉంటానని హామీ ఇచ్చారు. జిల్లాలో ముదిరాజ్ ముద్దుబిడ్డకు టికెట్ ఇస్తే దానిని రాకుండా అడ్డుకున్నది దామోదర్‌రే అన్నారు. టికెట్టు అమ్ముకునే సంస్కృతి ఆయనది అంటూ విమర్శించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ముదిరాజ్ బిడ్డకు మార్కెట్ కమిటీ పదవి కట్టబెట్టి గౌరవించినట్టు గుర్తు చేశారు. రాష్ట్ర ఫిషరీస్ సహకార చైర్మెన్ పిట్టల రవీందర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ముదిరాజుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో ముదిరాజుల అనుకుంటేనే ఏ పార్టీ అయినా నిలుస్తుందన్నారు. రూ.1000 కోట్లతో సమగ్ర మత్స్య పథకం కింద బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ పరికరాలు అందించిందన్నారు. మిషన్ కాకతీయ, కాళేశ్వరం నీటితో మత్స్యకారులకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు అండగా ఉండి ఓట్లు వేయాలని ఆయన కోరారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసి చైర్మెన్ మఠం బిక్షపతి, ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. నారాయణ, బి. నారాయణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి నాగేష్, జిల్లా నాయకులు జయపాల్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రైకోడ్ మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి, కౌన్సిలర్ భాగ్యలక్ష్మి లక్ష్మణ్, అందోల్ నియోజకవర్గం నాయకులు పి. శివ శేఖర్, శ్రీకాంత్, నాగభూషణం, వెంకటేశం, సునీల్, అశోక్, ఈశ్వర్, రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంత వరకు ప్రజాసేవలోనే ఉంటా



**నవతెలంగాణ-సంగారెడ్డి**

తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజాసేవలోనే ఉంటానని సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని వివిధ వార్డుల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాగా ఆయనకు స్థానిక మహిళలు, ప్రజలు మంగళహారతులు, పూలవర్షంతో, డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజల మధ్య ఉంటానన్నారు. ఓటు వేసే విషయంలో ప్రజలు ఆలోచించి.. కారు గుర్తుకే వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, ముకీమ్, పట్నం మాణిక్యం, రాజేందర్, నరహరి రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హకీమ్, టౌన్ ప్రసిడెంట్ ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మైనార్టీ టౌన్ ప్రసిడెంట్ షేక్ అంజాద్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'రేవంత్ తెలంగాణకు పట్టిన శని'

- బీఆర్ఎస్‌దే మరోసారి అధికారం
- కత్తి కార్తీకగౌడ్




**నవతెలంగాణ- దుబ్బాక/ దుబ్బాకరూరల్**

రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన శని అని బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా 70 నియోజకవర్గాల్లో బీసీలకు అన్యాయం జరిగిందని, రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్లను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఏఎంసీ చైర్‌పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను అక్కున చేర్చుకుంటుందన్నారు. అటు రాష్ట్రంలో ఇటు దుబ్బాకలోనూ బీఆర్ఎస్ విజయ డంఖా మోగించడం ఖాయమన్నారు. ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్‌లో చోటివ్వడం పట్ల సీఎం కేసీఆ ర్, మంత్రి హరీశ్‌రావులకు కత్తి కార్తీక గౌడ్ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. కౌన్సిలర్లు ఆస యాదగిరి,ఆస సులోచన, లలిత, రాజవ్వ, మూర్తి సంధ్యారాణి, కో ఆప్షన్ సభ్యులు ఆస స్వామి, బీఆర్ఎస్ నాయకులు ఆర్.రాజమౌళి,కొత్త దేవిరెడ్డి, ఐరేని సాయితేజగౌడ్,దీపక్,మహిళా నాయకు రాల్లు వీణ,ధాత్రిక భాగ్యలక్ష్మి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులంతా సతీష్ వెంటే..



**నవతెలంగాణ-అక్కన్నపేట**

హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్‌కే మా ఓటు అని మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు, గౌడ కుల స్తులు అన్నారు. శనివారం సింగాపూర్‌లో తెలంగాణ గౌడ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌడ జేఏసీ సభ్యులైన అక్కన్నపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొమ్మగాని రాజేశం మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ కులస్తులమంతా సతీష్‌కే మద్దతు ప్రకటిస్తామని ఏకగ్రీవ తీర్మా నం చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పూదరి రాజేశ్వర్ గౌడ్ , భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవీందర్, ఎల్కతుర్తి మాజీ జెడ్పిటిసి శ్రీపతి రవీందర్ గౌడ్, అక్కన్నపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొమ్మగాని రాజేశంగౌడ్, పరశురామ్ గౌడ్, వీరన్న గౌడ్, హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, గౌడ జేఏసీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## నేటి సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలి

- ముఖ్య అతిథిగా పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజ్

**నవతెలంగాణ-పటాన్‌చెరు**



పటాన్‌చెరు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లికార్జున్‌ను గెలిపించాలని కోరుతూ.. నేడు (ఆదివారం) జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జయంరాజ్ పిలుపుని చ్చారు. మల్లికార్జున్‌కు మద్దతుగా బీరంగూడ లోని మార్కెట్లో నేటి సాయంత్రం నాలుగు గంటలకు ఈ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు, ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ హాజరవుతున్నారు. ఈ బహిరంగ సభకు పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## మల్లికార్జున్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-రామచంద్రాపురం**

పటాన్చెరు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్ గెలుపు కోసం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు ఆధ్వర్యంలో రామచంద్రాపురం పట్టణంలోని కానుకుంట ప్రాంతంలో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. కార్మిక వర్గం నుంచి మల్లికా ర్జున్‌కు ఎంతగానో ఆదరణ లభిస్తున్నదన్నారు. కార్మికులకు, కర్షకులకు, ఉద్యోగులకు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే మల్లికా ర్జున్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, బాబు రావు, సురేష్, శ్రీధర్ గౌడ్, చంద్రయ్య, శ్రీనివాస్, మహేష్, మైపాల్, కృష్ణ, లక్ష్మణ్, రమేష్, సతీష్ పాల్గొన్నారు.



## రవీంద్ర హైస్కూల్‌లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం

**నవతెలంగాణ-సిద్దిపేట**

స్థానిక రవీంద్ర ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం జిల్లా న్యాయవాద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపాల్ హరికిషన్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జీలు టి.రఘురాం, మురళీమోహన్, స్వాతిరెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులకు చట్టాల గురించి అవగాహన కల్పించారు. భవిష్యత్‌లో ఎలాంటి పొరపాట్లు చేయకుండా ఉండాలని, అలాగే బాలల హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన హారిక, సాయి కృష్ణలకు మెమొంటో సర్టిఫికెట్లను అందజేశారు.



# వివాహ విందులో పాల్గొన్న తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

పట్టణంలోని ఫ్రెండ్స్ కల్యాణ మండపంలో సీనియర్ ఉపాధ్యాయులు మొహమ్మద్ అబ్దుల్ వాహిద్ కుటుంబ సభ్యుల శుభకార్యానికి తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, సామాజిక ఉద్యమకారుడు ఖిజర్ యఫైలు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి.. వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖుతుబుద్దీన్, బషీద్, బిజీ సందీప్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కల్హేర్

ఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ అధ్యక్షులు నాగేష్ షెట్కర్, ఎమ్మెల్యే అభ్యర్థి తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని మీర్ఖాన్‌పేటట్, బాచేపల్లి, బీబీపేట్, అలికాన్‌పల్లి, కృష్ణాపూర్, రామ్‌రెడ్డిపేట్, నిజాంపేట మండలంలోని దామర చెరువు కొత్తపేట్‌తో పాటు పలు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మీర్ఖాన్‌పేట్‌లో బీఆర్ఎస్‌కు చెందిన ఐదు కుటుంబాల కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వట్టి మాటల ప్రభుత్వమని.. తొమ్మిదేండ్లలో తెలంగాణ రాష్ట్రానికి, నారాయణఖేడ్ నియోజకవర్గానికి వారు చేసిందేమీ లేదన్నారు. కేవలం ఓట్ల కోసం లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం. బేగరి జైలు, ఆనందం, మాణిక్యం, రాజు గౌడ్,హనుమాన్లు పటేల్, దేవదాస్,శంకర్ గౌడ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి పోతులబొగుడ మల్లికార్జున్

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని పోతులబొగుడ గ్రామానికి చెందిన పగిలి పెద్దోల మల్లికార్జున్ 15 మందితో కలిసి అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహా సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్ర మంలో చంటి ప్రభు, ఈశ్వరప్ప, బసవరాజ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# మరోమారు ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-కోహీర్

బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగిందని.. తాను నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని, అందుకే తనను ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని జహీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్ రావు అన్నారు. మండలంలోని బిలాల్‌పూర్, గురుజువాడ, మనియర్‌పల్లి, పైడిగుమ్మల్, నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసి అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాల అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాబట్టి మరోమారు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింలు, చైర్మెన్ స్రవంతి అరవింద్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ రవికిరణ్, సర్పంచుల ఫోరం ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు గౌని శివకుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బెజగం సతీషలు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన మొగుడంపల్లి ఆశప్ప కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన సతీష్, గౌరీ శివకుమార్‌లు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అరాచక పాలనను సహించలేక కాంగ్రెస్‌లో చేరుతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా భూములను గుంజుకోవడానికి సిద్ధం అవుతున్నాయన్నారు. జహీరాబాద్ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు గత 4,5 నెలలుగా డబ్బులు ఇవ్వకుండా మొండి చేయి చూయిస్తున్నారన్నారు. మళ్లీ బీఆర్ఎస్ వస్తే చెరుకు రైతుల గొంతు కోస్తుందన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీనే గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సురేష్ షెట్కర్, ఎంపీపీ గిరిధర్ రెడ్డి, ఉగ్గెల్లి రాములు, ఖాజా మీయ, శుక్లవర్ధన్ రెడ్డి, అనంత నవీన్ కుమార్ ,భాస్కర్ యాదవ్, మహమ్మద్ అక్బర్, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకుంట బిక్షపతి, జోగిపేట మాజీ వార్డు సభ్యులు చింతకుంట శివ, నాయకులు మల్లేశంలు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం రాత్రి స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి దామోదర ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని వారికి సూచించారు.

# బీఆర్ఎస్ నుంచి బీఎస్పీలోకి..





నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఏడాది క్రితం సస్పెన్షన్‌కు గురైన సర్పంచ్ తిరుమల వాసు తన అనుచరులతో కలిసి పటాన్చెరువు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం బీఎస్పీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి నీలం మధు సాదరంగా ఆహ్వానించారు. బీసీ బిడ్డలకు బీఆర్ఎస్‌లో సముచిత స్థానం కల్పించకపోవడం.. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ ఆధ్వర్యంలో బీసీలకు సముచిత న్యాయం దొరుకుతుతుందన్న నమ్మకంతో బీఎస్పీలో చేరుతున్నారని నీలం మధు అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా బిక్షపతి, ఆలేటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**జిన్నారం :** మండలంలోని గడ్డపోతారం బీఆర్ఎస్ నాయకులు బి దుర్గేష్,యం రాము వి పోచయ్య,ఎన్ జయరాములు, రవీందర్, విట్టల్, ఆంజనేయులు, ప్రవీణ్, ఎస్.కె దస్తగిరి, సంతోష్, బాబు తదితరులు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు సమక్షంలో శనివారం బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా ఏనుగు గుర్తుకు ఓటేసి తన ను భారీ మెజార్టీతో గెలిపించాలని నీలం మధు పిలుపునిచ్చారు.



## ఛట్ పూజ కోసం చెరకు గడల పంపిణీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీహార్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని వలస ప్రజలు ప్రతీయేడు ఛట్ పూజలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి (దుర్గమాత ఆలయ కమిటీ చైర్మన్) ఛట్ పూజల నిమిత్తం పోచమ్మ బస్తిలోని 'దుర్గమాత మరియు సూర్యభాఘవాన్' ఆలయాల్లో బీహార్, ఒడిశా రాష్ట్ర వాసులకు చెరకు గడలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల ఆచార సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ అండగా ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంపత్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, దిననాథ్, చక్రపాణి, లక్కన్, నరేందర్, నాగిరెడ్డి, శ్రీరామ్ తివారీ, శ్రవణ్, ధన్‌రాజ్, దిగంబర్ , ఢిల్లీ, నవీన్, బీహార్, ఒడిశా వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ వార్డు మెంబర్

నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలోని బీఆర్ఎస్ వార్డు మెంబర్ జావీద్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ షెట్కార్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంతకాలం ఆ పార్టీలో తగిన సరైన గౌరదం దక్కలేదని.. మైనార్టీల కొరకు వచ్చిన సంక్షేమ పథకాలను వారి అనుచరులకే అందించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే బీద వర్గాలకు న్యాయం జరుగుతుందని ఈ పార్టీలో చేరినట్టు తెలిపారు. అనేక ఏండ్లుగా సురేష్ సెట్కార్, సంజీవ్ రెడ్డి కుటుంబాలు ప్రజాసేవలో ఉన్నాయని.. కాబట్టి ఈ ఎన్నికల్లో సంజీవ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం







నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా

బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్‌లో పటాన్చెరు బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వి. చంద్రారెడ్డి శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. బీఆర్ఎస్ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ము న్సిపల్ అధ్యక్షులు వి.హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు వి.నీహారిక, గోపాలమ్మ చంద్రయ్య, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదిరెడ్డి, రమ ణయ్య, సంపత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, దీప్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగం :** మండల పరిధిలోని మచ్నూర్, బర్దిపుర్, కక్కర్వాడ, టొప్యనాయక్‌తాండా, వనంపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్, సిద్దన్న, సంగయ్య క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ :** మండలంలోని సీతారాం కుంట గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆంఎస్ మండలాధ్యక్షుడు ఎం.విటల్, జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, బీఆర్ఎస్ మండల ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి, సర్పంచ్ రాముల నాయక్, ఏఎంసీ హైదరాబాద్ చైర్‌పర్సన్ అనిత నాయక్, సర్పంచ్ ఇంద్రారెడ్డి,అర్జున్, ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిక

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు బీజేపీకి రాజీనామా చేసి హైదరాబాద్‌లోని కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రచారంలో గ్రామస్తులు పోడు భూముల పట్టా విషయమై ప్రశ్నించగా వారిపై బీజేపీ కార్యకర్తలు దాడి చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తుందన్నారు. గ్రామాలలో తాగునీటి కొరత చాలా ఉండేదని, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించామన్నారు. సర్పంచ్ బస్కే స్వప్న అంజిరెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాండ్ల లత ఆనందం, పిఎసిఎస్



చైర్మన్ పరమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మైలారం రామచంద్రం, వార్డ్ మెంబర్ రాములు, బూత్ అధ్యక్షులు మాచినపల్లి గణేష్, ఉపాధ్యక్షులు మాచిన్ పల్లి రమేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సునితా రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం



**నవతెలంగాణ-నర్సాపూర్ :** మండల పరిధిలోని ఎల్లారెడ్డి గూడ, కొక్యా తండాలో చిప్పల్ తుర్తి ఎంపీటీసీ సంధ్యారాణి చత్రు నాయక్, ఎల్లారెడ్డి గూడ సర్పంచ్ సంతోషా బిక్కునాయక్‌లు బీఆర్ఎస్ తరపున శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తండావాసులను కోరారు. సీఎం కేసీఆర్ తాండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. అందుకు మనమందరం కలిసి ఎమ్మెల్యేగా సునితా లక్ష్మారెడ్డిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని గిరిజలను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, తుకారాం నాయక్, గోపాల్, వినోద్ కుమార్, కిషన్, లల్యా నాయక్, గన్యా సోనీ, తాండవాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో బీసీలకు అన్యాయం

నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ నేత గాలి అనిల్ కుమార్ ఆరోపించారు. శనివారం మెదక్ పట్టణంలోని పిట్లం బేస్ సంఘ భవనంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్నూరు కాపులకు సీఎం కేసీఆర్ 10 టికెట్లు ఇచ్చారన్నారు. 40 శాతం బీసీలు ఉన్నప్పుడు మొత్తం 50 శాతం సీట్లు కూడా గెలవలేని కాంగ్రెస్ ఇప్పుడు ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కలేనని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. మెదక్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా రేపటి నుంచి గ్రామగ్రామాన మున్నూరు కాపులు తీర్మానాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బట్టి జగపతి, టీబీవీఎస్ స్టేట్ ప్రెసిడెంట్



ఉగ్గే శ్రీనివాస్, మెదక్ జిల్లా మున్నూరు కాపు నాయకులు, యువక మండల అధ్యక్షులు భువనగిరి శేఖర్, పూల మల్లేష్, గంగాధర్, పట్టణాధ్యక్షులు గట్టేష్, నాగభూషణం, హర్కార్ మహిపాల్, శివ, శ్రీనివాస్, రాము, వినోద్, రాజు, ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజిరెడ్డి ఇంటింటా ప్రచారం**

నవతెలంగాణ- వెల్దుర్తి

గెలుపే లక్ష్యంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలో హస్తాల్పూర్, కొప్పులపల్లి తండా నెల్లూరు పెద్దాపూర్ చేరిలా చర్లపల్లి శంషా రెడ్డి పల్లి తాండ ఎలుకపల్లి వెల్దుర్తి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.



బీఆర్ఎస్ పార్టీ నెల్లూరు గ్రామ సర్పంచ్ 200 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్న సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కాలేఖ్య, సహాయకార్యదర్శి రాజా గౌడ్‌లు మాట్లాడారు. 9 సంవత్సరాల కాలంలో పేదలకు చేసిందేమీ లేదన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామంలోని రాం సాగర్ చెందిన బీజేపీ మండల కార్యదర్శి లోకటి రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం కరీంనగర్ జిల్లా గన్నేరవరం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యానారాయణ సమక్షంలో టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ లోకటి రవికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల నాయకులు పాల్గొనారు.



# కాంగ్రెస్‌లో చేరిన అంతారం సర్పంచ్ అశోక్ గౌడ్

**కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం**
**చిలిపిచేడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి**

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండలంలోని అంతారం గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన సర్పంచ్ జక్కపల్లి అశోక్ గౌడ్ తన అనుచరులతో కలిసి నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం వార్డ్ మెంబర్లు చెన్నయ్య, పెంటమ్మ, లస్కర్, సోనీతో పాటు యువకులు, గ్రామస్తులు 100 మంది టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, చిలిపిచేడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ అశోక్‌గౌడ్‌లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు, మ్యానిఫెస్టో చూసి ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీపీ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, తార విష్ణువర్ధన్ రెడ్డి,



విఠల్ రెడ్డి, పంబాల కృష్ణ, సందీప్ గౌడ్, పుణ్య, సునీల్, చిలిపిచెడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పండరి, శేషసాయి రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



**బహుజన ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్వనూరి శేఖర్**

నవ తెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బహుజన ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్వనూరి శేఖర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపిస్తే సంగారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్థానన్నారు. విద్యా వైద్య రంగాన్ని ప్రభుత్వ పరం చేసి ప్రజలందరికి ఉచితంగా అందేలా చేస్తానన్నారు. సంగారెడ్డి అభివృద్ధికై మంచం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నుమాన్ అహ్మద్ సిద్దిక్, శ్రావణ్ కుమార్, వెంకట్ రెడ్డి, అబ్దుల్ కరీం, అబూ భాకర్, పవన్ కళ్యాణ్, మొహమ్మద్ పాషా, వసీం తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని కల్వకుంట, రాంపూర్, రజాక్ పల్లి, నస్కల్, నిజాంపేట, గ్రామాలలో శనివారం మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. ముచ్చటగా మూడోసారి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బిజ్జా విజయలక్ష్మి సంపత్, మండల కో ఆప్షన్ గౌస్, నిజాంపేట గ్రామ సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరి రెడ్డి, నస్కల్ మాజీ సర్పంచ్ అనితరెడ్డి, బీఆర్ఎస్



నాయకులు అంజాగౌడ్, శంకరయ్య, దుబ్బరాజా గౌడ్, పర్శ గౌడ్, వెంకటేష్ గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు తీర్చలేక యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-నార్సింగి

అప్పుల బాధ భరించ లేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం నార్సింగి పట్టణ కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన బర్రెల వ్యాపారం చేసే కటికే బాబా (26)కు ఒక అన్న ఐదుగురు చెల్లెళ్ళు ఉన్నారు. అందరికీ పెళ్ళిళ్ళు అయ్యాయి. ఈ క్రమంలో అప్పులు పెరిగి ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. శనివారం మధ్యాహ్నం 3:30 ప్రాంతంలో అన్నం తిని, తన రూంలో పడుకోవడానికి వెళ్ళాడు. 4:30 వరకు కనబడక పోవడంతో మృతుని తల్లి వెళ్లి చూడగా ఫ్యాను కొక్కెరకు చీరతో ఉరి వేసుకుని కనిపించాడు. అది గమనించిన మృతుని తల్లి, వదినలు ప్రాణం ఉన్నాడని భావించి వెంటనే కిందకు దింపి నార్సింగిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్ తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా నియమాకం



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన చింత కింది రంజీత్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా నియ మాకమైయ్యారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కవ్వంపల్లి సత్యనారాయణ రజినీ కాంత్‌కు నియామకపత్రం అందజే శారు. నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్‌రెడ్డి, మాంకాల ప్రవీణ్, మానాల రవి, మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కర వేణి పోచయ్య, మాజీ సర్పం చ్ రావుల నర్సయ్య, బుర్రరవి, మాజీసర్పంచ్ పర్శసంతోశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ నాయకులను నమ్మొద్దు



**నవతెలంగాణ-తొగుట**

బీఆర్ఎస్, బీజేపీ నాయకుల ను నమ్మి మోసపోవద్దని, గడిచిన 10 యేండ్ల కేసీఆర్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలే దని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని ఎల్లారెడ్డి పేట, తుక్కాపూర్, కాన్గల్, లింగంపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ రావుల పాలనలో నిరుద్యోగులకు ఉద్యో గాలు లేవు, ఉద్యోగులకు సకాలములో జీతాలు రావన్నారు. ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అక్కం స్వామి, మండల ఉపాధ్యక్షులు చిక్కుడు ఉప్పలయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు ముడికే స్వామి, బసీర్, సంకుర్తి మల్లేశం గౌడ్, నర్సింలు పాల్గొన్నారు.

## కేసీఆర్ గెలుపు ఖాయం



**నవతెలంగాణ-గజ్వేల్**

సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 5వ వార్డులో కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చోటు లేదన్నారు. . గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వస్తుందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి విజయం సాధించి అధికార పగ్గాలు చేపడతారన్నారు.

## కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి



**నవతెలంగాణ-తొగుట**

ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌తోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందు తుందని మండల యూత్ అధ్యక్షుడు ముడికే స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు బషీర్ అన్నారు. శనివారం కాన్గల్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామం లోని ఆడపడుచులు, కాంగ్రెస్ కార్యకర్తలు బతుకమ్మ బోనాలతో భారీ ఎత్తున తరలి వచ్చి ఘన స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే దుబ్బాక నియోజకవర్గం అభివృ ద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ విద్యాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి, దొమ్మాట స్వామిలు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.


## రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా నిలుద్దాం



**నవతెలంగాణ-రాయపోల్**

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని జ్ఞాన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు మారుతి స్వామి అన్నారు. శనివారం మండలంలోని అనాజీపూర్ గ్రామ ంలో జ్ఞాన సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవా రికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలు ద్దామన్నారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించి పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారికి అందివ్వడం జరిగిందన్నారు. అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పదని, ప్రతి ఒక్కరు రక్తదానాన్ని చేసి బాధిత ప్రాణాలను కాపాడాలని సేవే పరమావధిగా ముందుకు వెళ్లాలన్నారు.

## అద్దంకి దయాకర్‌కు స్వాగతం



**నవతెలంగాణ-బెజ్జంకి**

కరీంనగర్ జిల్లా గన్నేరువ రం మండలంలో నిర్వహి ంచే ఓ కార్యక్ర మానికి హా జరవుతున్న టీపీసీసీ అధి కార ప్రతినిధి, జాతీయ మాలమహానాడు వ్యవస్థాపకులు అద్దంకి ద యాకర్‌కు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసూరి మల్లికార్జున్ శనివారం బెజ్జంకి క్రాసింగ్ గ్రామం వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికారు. కాసాని నర్సయ్య, పులి సంతోష్, డీసీసీ అధికార ప్రతినిధి గాదం స్వామి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మాంకాల ప్రశాంత్ కుమార్, గాదం మల్లికార్జున్, గాండ్ల శరత్, రాము పాల్గొన్నారు.

## కారుకు ఎదురు లేదు



**నవతెలంగాణ-గజ్వేల్**

మండలంలోని అనంతరావుపల్లి లో సీఎం కేసీఆర్ కారుకు ఎదురులేదని సర్పంచ్ మహేందర్ యాదవ్ అన్నారు. శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడు తూ గత పది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి పనులు చేపట్టామని అనంతరావుపల్లి అన్ని రంగాలు అభివృద్ధి చెందిం దన్నారు. నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాల న్నారు. బీఆర్ఎస్ నాయకులు స్వామి, యాదము, మాజీ సర్పంచ్లు కొమురయ్య, బాలయ్య, దాసరి సుధాకర్, రామస్వామి, మల్లేశం, సతీష్, శివ, బలన రావు, కర్ణాకర్, యాదగిరి పాల్గొన్నారు.

# మార్పుతోనే ప్రజలకు సుభిక్షమైన జీవనం

- ఎన్నికల ప్రచారంలో కవ్వంపల్లి సత్యనారాయణ



**నవతెలంగాణ-బెజ్జంకి**

ప్రభుత్వ మార్పుతోనే రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షమైన జీవనం గడుపుతారని కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని దాచారం, ముత్తన్నపేట, చీలాపూర్, చీలాపూర్‌పల్లి గ్రామాల్లో కవ్వంపల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ వాదంతో పదేండ్ల అధికారంలో బీఆర్ఎస్ పరిపాలనలో అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని అందినకాడికి దోచుకుని ప్రజాప్రతినిధులు, నాయకులు ఆస్తులు కూడగట్టు కున్నారన్నారు. మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు దుర్భరస్థితులు అనుభవిస్తూ జీవనం వెల్లదీసారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి ప్రభుత్వ ఏర్పాటులో భాగాస్వాములవ్వాలన్నారు. అంనంతరం తోటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు సమన్వయ గ్రామాధ్యక్షులు బోయినపల్లి చందర్‌రావు కాంగ్రెస్‌లో చేరగా వారికి కవంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# రైతు బాంధవుడికే మా ఓటు



**నవతెలంగాణ-అక్కన్నపేట**

రైతు బాంధవుడైన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కే మా ఓటు అని అక్కన్నపేట, జనగామ గ్రామస్తులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని జనగామ గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్‌కుమార్ కుమార్తె డాక్టర్ ఒడితల పూజిత పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమా పథకాల అమలు, రాష్ట్ర రైతాంగానికి దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. రైతుబంధు, రైతుభీమా, రాష్ట్ర ప్రజలకు అందుబాటులో వైద్యం, విద్య రంగంలో చేస్తున్న కృషిని, పెన్షన్లు వివిధ రంగాల్లో శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసర్ల అశోక్ బాబు, బీఆర్ఎస్ వీ రాష్ట్ర నాయకులు పరశురాం, అక్కన్నపేట మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు పుల్లూరి శ్యామ్, మండల యువజన విభాగం అధ్యక్షులు చిట్యాల సంపత్, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచారం

**నవతెలంగాణ-సిద్దిపేట**

బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకి మద్దతుగా పట్టణ 25, 26వ వార్డులో స్థానిక కౌన్సిలర్లు గుండ్ల యోగేశ్వర్, కెమ్మసారం ప్రవీణ్‌తో కలిసి ఇంటింటికి ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా 26వ వార్డులోని అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర ఆలయంలో మంత్రి హరీశ్‌రావు భారీ మెజారీటితో గెలవాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేటలో ప్రముఖ వైద్య నిపుణులు డా.రమాదేవి, డా.రామచందర్ రావు, డా.చంద్రారెడ్డిని కలిసి



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ, సిద్దిపేట అభివృద్ధిపై ప్రచురించిన పుస్తకాలను, కరపత్రాలను అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు పాల్గొన్నారు.

## కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం

- బీఆర్ఎస్ యువ నేత ఇంద్రనీల్



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ యువ నేత ఇంద్రనీల్ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ యువ నేత ఇంద్రనీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ ను మూడవసారి తెలంగాణలో అధికారంలోకి తీసుకువస్తాయని అన్నారు. 2023 బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను విస్తృతంగా ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి సతీష్ కుమార్‌ను గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి , ఐలేని మల్లికార్జ ను రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవాలతో వరల్డ్ కప్ చిత్రీకరణ

**నవతెలంగాణ-గజ్వేల్**



వరల్డ్ కప్‌లో మనదేశం విజయం సాధించాలని కోరుతూ 10అడుగుల వరల్డ్ కప్ భారీ చిత్రాన్ని పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు ఆవాలతో చిత్రించి శనివారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌లో ప్రారంభం నుంచి ఓటమేరుగని జట్టుగా భారత జట్టు నిలిచిందని, ఆదివారం ఆస్ట్రేలియాపై విజయం సాధించి భారత జట్టు సువర్ణాక్షరాలతో చరిత్ర సృష్టించాలని, మన దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటాలని కోరారు. ప్రతి ఒక్క భారతీయుడు ఈ క్షణం కోసం వేయి కండ్లతో ఎదురు చూస్తున్నారన్నారు.

## కేసీఆర్‌ను గెలిపిద్దాం



**నవతెలంగాణ-గజ్వేల్**

సీఎం కేసీఆర్‌ను గెలిపిద్దాం సర్కారును తెచ్చుకుందాం అంటూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి తిరిగి బీఆర్ఎస్ సర్కారును తెచ్చుకొని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందినట్లు గుర్తు చేశారు. ప్రతి ఇంటికి తిరిగి తెలంగాణ సంక్షేమ పథకాలను వివరించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిపాల్ రెడ్డి, రియాజ్, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## నేను ఏ పార్టీ మారడం లేదు



- మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి

**నవతెలంగాణ-మద్దూరు**

తాను ఏ పార్టీ మారడం లేదని, తనకు రాజకీయ ఎదుగుదలకు అన్నం పెట్టిన కాంగ్రెస్‌లోనే కొనసాగుతా నని మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ తనకు ఎంతో రాజకీయ భిక్ష పెట్టిందని కాంగ్రెస్‌లో జడ్పిటిసిగా గెలిచానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేర్యాల నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకు ఉన్నందున కావాలనే బీఆర్ఎస్ నాయకులు తాను బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు దుష్ప్రచా రం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఇట్టబోయిన కనక చంద్రం, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, ఉపసర్పంచ్ ఎండి ఆరిఫ్, జెల్లా స్వరూప శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మేక మల్లేశం, బంటు వెంకటయ్య, నాయకులు తాజ్ మహమ్మద్, గిరి గోవర్ధన్ రెడ్డి, నిరటి కిషోర్, ఎండి నవిద్ పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



**నవతెలంగాణ-గజ్వేల్**

బీడీ కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషి చేసినట్లు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలో బీడీ కార్మికులు, టేకేదారులు కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీడీ కార్మికులకు పెన్షన్ ఇతర సౌకర్యాలు డబుల్ బెడ్ రూములు అందించారన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు మురళి పాల్గొన్నారు.